# ఎలిజబెతమ్మ పెండ్లి











## బొమ్మలవివరం

మొదటిది:- పెండ్లికుమారుడు ఫిలిప్ మౌంట్ బాటన్ ఒక సంవత్సరం చంటి బిడ్డగా వున్నప్పుడు.

★

రెండు:- పెండ్లికూతురు ఎలిజబెత్ ఒక సంవత్సరం బిడ్డగా వున్నప్పుడు

★

మూడు:- ఆరవజార్జి కుటుంబం, ఎడమనుండి కుడికి వరుసగా: ఎలిజబెత్ రాకుమారి, ఫిలిప్ మౌంట్ బాటన్, ఆరవజార్జిసతి, ఆరవజార్జివారి చిన్నకుమార్తె మార్గరెట్.

★

నాల్గు:- 107 సంవత్సరాలనాడు విక్టోరియా మహారాజ్ఞికి, ఆల్బర్ట్‌కు జరిగిన వివాహం.

★

ఐదు:- వివాహానంతరం ఎలిజబెత్ దంపతుల నివాస మందిరం.

## పెండ్లికథ

● 1937 మే 12 తేది ఆరవజార్జి పట్టాభిషేక సమయంలో ఫిలిప్ మౌంట్ బాటన్‌కు ఎలిజబెత్ కంట బడింది. తరువాత స్కాట్లండ్ పర్వతశ్రేణుల విహారంలో యిద్దరు ప్రేమించి పెండ్లి చేసుకోవాలనుకున్నారు. అప్పటినుంచి ఎక్కడికిపోయినా ఒకర్నొకరు వదలిపెట్టరు.

● యీమధ్య జార్జిరాజ కుటుంబం దక్షిణాఫ్రికా పర్యటనకు పోయింది. ఎలిజబెత్ రాకుమారికూడా. కాని ఫిలిప్ పోలేదు. పోలేదనేగాని అనుదినం వుత్తర ప్రత్యుత్తరాలద్వారా యిద్దరు హెచ్చరించుకొంటుండేవారు.

● ఆఖరుకు బ్రిటిష్ రాజభవనం యీసంవత్సరం జులై నెల 9 తేది జార్జిరాజ కుమార్తె ఎలిజబెత్‌కు, గ్రీసు రాజు శ్రీ॥ శ్రీ॥ ఆండ్రూస్ కుమారుడు మౌంట్‌బాటన్‌కు వివాహము జరుప నిశ్చయించినట్లు ప్రకటించింది.

● కడకు ఆ వివాహం యీనెల 20 తేది జరిగింది. యీమె జార్జిరాజు తరువాత బ్రిటిష్ సామ్రాజ్య సింహాసనాన్నధిష్టిస్తుంది కాబట్టి యీమె వివాహానికి ప్రపంచంలోని పెద్దలంతా హాజరవుతారు.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Danduvari St. & 99 Thipparajuvari St, Nellore.